SUNRISE EDUCATIONAL HUB
ADILABAD
IIT - JEE / NEET
ADMISSIONS
CLOSING SOON
2025 - 26
Secure Your Spot. Time is running out!
ADDRESS: Near Nayara Petrol Pump, Dwaraka Nagar, Ravindra Nagar Colony, Adilabad
Contact NO. : 8309936686, 6281762501

www.jananinadam.com

Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 289 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | మంగళవారం 03-06- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



2వ పేజీలో...

## తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ శుభాకాంక్షలు రాష్ట్రపతి, ప్రధాని

ఢిల్లీ,: జూన్ 2, 2025 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. తెలంగాణ ఏర్పడి నేటితో 11 యేళ్లు పూర్తి చేసుకొని 12వ యేట అడుగుపెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.





## ...ల ఆకాంక్షలే మా అజెండా..

## వ్యవస్థల ప్రక్షాళనే ధ్యేయం

- రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్
- పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్న ముఖ్యమంత్రి
- మహిళలకు క్యూఆర్ కోడ్‌తో ఉచిత వైద్య పరీక్షల పథకం ప్రకటన
- కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం రేవంత్

హైదరాబాద్,: రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము అధికార పగ్గాలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర గందరగోళంలో ఉందని, గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన అనేక కీలక వ్యవస్థలను ప్రస్తుతం చక్కదిద్దే పనిలో నిమగ్నమయ్యామని తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.



2వ పేజీలో...

## దేశవ్యాప్తంగా నాలుగు వేల కరోనా కేసులు..

### ఒక్కరోజులోనే నలుగురు మృతి

న్యూఢిల్లీ : దేశంలో కరోనా కేసులు రోజురోజుకి పెరిగిపో తున్నాయి. సోమవారం ఉదయం 8 గంటల సమయా నికి దేశవ్యాప్తంగా 3,961 కోవిడ్ కేసులు నమోదయ్యా యని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆదివారంనాటి కంటే.. సోమవారం నాటికి 203 కొత్త కరోనా నమోదయ్యాయని ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. కరోనావల్ల ఒక్క ఆదివారం రోజే ఢిల్లీ, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాల్లో నలుగురు



2వ పేజీలో...

## పరాగ్వే అధ్యక్షుడు ఇండియా పర్యటన

న్యూఢిల్లీ : పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా పలాసియోస్ భారత్ రెండురోజుల పర్యటనలో భాగంగా సోమవారం ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. ఇదే ఆయన తొలి భారత పర్యటన. ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు ఢిల్లీ మంత్రి హర్షవర్ధన్ మల్హోత్రా ఘనంగా స్వాగతి పలికారు. ఆయనకు ఢిల్లీలోని పాలం వైమానిక దళ స్టేషన్‌లో గార్డ్స్ గౌరవ వందనం చేశారు. కాగా, ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో ఢిల్లీకి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు. ప్రధానంగా పరాగ్వే, భారత్‌ల ఇరుదేశాల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సంబంధాలను మరింత పెంచుకునేలా విస్తృత లక్ష్యం దిశగా ఇరు నేతలు చర్చలు జరపను న్నారని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు.



## బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే

- తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చింది బీజేపీయే
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను రెండు పార్టీలూ నీరుగార్చాయని, రాష్ట్రాన్ని దోచుకోవడంలో దొందూ దొందేనని ఘాటుగా విమర్శించారు.

## రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి?

- 6 గ్యారంటీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ కుక్కలు చింపిన విస్తరిలా మారింది
- అప్పులు కూడా పుట్టని దుస్థితి తీసుకొచ్చారు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి
- తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్

కరీంనగర్, ప్రజాక్రాంతి,: తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్, ఏడాదిన్నర కాంగ్రె స్ పాలనలో దాదాపు రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు.





## వారి ఆశయ సాధనకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2వ పేజీలో...

కరీంనగర్: కరీంన గర్ లో అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని... తెలంగాణ రాష్ట్రం సంబురాలప్పుడూ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవమని అన్నారు.జై తెలంగాణ ఇది నినాదం కాదు. యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస. అంతే కాదు.. అస్తిత్వం, ఆరాటం, పోరా టం, ఆత్మగౌరవం, చైతన్యం, భావో ద్వేగం కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనా లు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం అజరామరం వారి త్యాగం వారి త్యాగ స్ఫూర్తి నిరూపమానమని అన్నారు.



- నిర్లక్ష్యానికి నిదర్శనం చెత్త చెదారంతో ఉన్న క్యూ లైన్
- దర్శనానికి వచ్చిన భక్తుల ఆవేదన...

## నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల..

### నా తెలంగాణ కోటి రతనాల వీణ .. పవన్ ట్వీట్

హైదరాబాద్,: జూన్ 2, 2025 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఏర్పడి నేటితో 11 యేళ్లు పూర్తి చేసుకొని 12వ యేట అడుగుపెట్టింది. మన దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ తర్వాత మనదేశంలో కొత్తగా మరే రాష్ట్రం ఏర్పడలేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి కేసీఆర్ తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజునే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం మనకు తెలిసిందే. అయితే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు తన శుభాకాంక్షలను తెలియజేస్తూ.. "తెలంగాణ నా ఉద్యమానికి పునాది" అని పేర్కొంటూ రాష్ట్ర ప్రజల మనసులను గెలుచుకున్నారు. ఆయన తన ట్వీట్‌లో జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల, నాకు పునర్జన్మను ఇచ్చిన నేల, నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల, నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా, విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.

2వ పేజీలో...

# ప్రజల ఆకాంక్షలే మా అజెండా..



మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు : తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలే మూలస్తంభాలని సీఎం అన్నారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. వారికి ఇప్పటికే రూ.21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను అందించాం. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకే అప్పగించాం. రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు తీసుకుని మహిళా సంఘాలకు ఆదాయం కల్పిస్తున్నాం. త్వరలోనే క్యూఆర్ కోడ్ కార్డు ద్వారా మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించే పథకాన్ని కూడా తీసుకురాబోతున్నాం" అని రేవంత్ రెడ్డి వివరించారు.

రైతు సంక్షేమానికి అగ్ర తాంబూలం : రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యమంత్రి తెలిపారు. "మేం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోపే రూ. 2 లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేశాం. ఈ పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.26 వేల కోట్లు జమ చేశాం. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నాం. దీని ఫలితంగా రాష్ట్రంలో సన్న వడ్ల సాగు

మొదటిపేజీ తరువాయి...

గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.2.75 లక్షల టన్నుల సన్న ధాన్యం ఉత్పత్తి అవుతోంది. రైతుల భూములపై ఎలాంటి వివాదాలు లేకుండా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకోసమే 'భూభారతి' కార్యక్రమాన్ని తీసుకువస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. యువత, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి: ఉద్యోగ నియామకాల విషయంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం అన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని చూరగొన్నామని చెప్పారు. సివిల్స్‌కు ఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందిస్తున్నామని, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. "ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ఇందుకోసం రూ.200 కోట్లతో భవన నిర్మాణ పనులు చేపట్టాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్య, వైద్య రంగాలను ప్రక్షాళన చేసిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచామని, ఉస్మానియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచినట్టు తెలిపారు. "వందేళ్లలో జరగని కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోనూ కదలిక వచ్చింది. రాబోయే జనగణనలో కులగణన అంశాన్ని కూడా చేర్చుతామని కేంద్రం ప్రకటించింది" అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించింది

**రాష్ట్రంలో పాలకులు మారుతున్న ప్రజల బ్రతుకులు మారడం లేదు**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి**



**కరీంనగర్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిపిఐ అనేక పోరాటాల నిర్వహించి రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని, ఆంధ్ర పాలకులు తెలంగాణ సంపదను దోచుకు తింటున్నారని,నీళ్లు,నిధులు,నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన డిమాండ్ ను బలంగా వినిపిస్తూ, రాష్ట్ర సాధన కోసం కులమతాలకతీతంగా ఉద్యమంలో పాలుపంచుకున్నారని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి రాష్ట్రం సాధించేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ అచంచలమైన మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఏ లక్ష్యం కోసం అయితే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో ఆ లక్ష్యం నెరవేరలేదని, తెలంగాణ వచ్చిన తర్వాత స్వరాష్ట్ర పాలకులు నీళ్లు,నిధులు,నియామకాల విషయములో చిత్తశుద్ధి కనపరచలేదని, పాలకులు మారిన ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, ప్రజల బ్రతుకులు మారలేదని,నేటికీ అర్హులైన పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు, దున్నేవానికి భూమి లేకుండా పోయిందని, నిరుద్యోగ సమస్య ఇంకా కొట్టుమిట్టాడుతుందని అన్నారు. పాలకులు అనేక వాగ్దానాలు చేస్తున్నప్పటికీ వాటిని అమలుపరచడం లేదని,ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదని రానున్న రోజుల్లో నీళ్ల కోసం నిధుల కోసం నియామకాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధం కాక తప్పదని పాలకులను వెంకటస్వామి హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గల్లి నుంచి ఢిల్లీ వరకు ఒకే మాటపై ఉన్న జాతీయ పార్టీ సిపిఐ అని,ప్రత్యేక తెలంగాణ ఇవ్వాల్సిందేనని గట్టిగా పోరాటం నిర్వహించింది ఒక్క సీపీఐ పార్టీయే అని,ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలకులు రాష్ట్ర ప్రజల ఆశయాలు,లక్ష్యాలు నెరవేర్చ లేదని రానున్న రోజుల్లో ప్రజల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,నాగెల్లి లక్ష్మారెడ్డి,పిట్టల సమ్మయ్య,కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, అందె చిన్న స్వామి,బ్రామండ్ల పెల్లి యుగేందర్, మచ్చ రమేష్,బూడిద సదాశివ, మావురపు రాజు,కొట్టే అంజలి,పార్టీ,ప్రజా సంఘాల నాయకులు చెంచల మురళి,మామిడిపెల్లి హేమంత్ కుమార్, ఓర్సు కొమురయ్య, నర్సింహులు, కడారి బీరయ్య,జక్కుల రాజయ్య,మామిడిపెల్లి శంకరయ్య,కూన రవి,నగునూరి రమేష్ ,నల్లగొండ శ్రీనివాస్,నాయిని సురేష్, సందీప్ రెడ్డి,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి?

మొదటిపేజీ తరువాయి...

లక్షల కోట్ల అప్పు చేసినా రాష్ట్ర ప్రజల బతుకులు మారలేదని, 6 గ్యారంటీలుసహా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ఈ రెండు పార్టీల పాలన, అవినీతివల్ల అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణను దిగజార్చారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ భరతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. 4 కోట్ల మంది తెలంగాణ బిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. "తెలంగాణ ఏర్పడి నేటికి 11 ఏళ్లయినా ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదు. తెలంగాణ ప్రజల బతుకులు పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లయింది. తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది" అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ధనిక రాష్ట్రం. మిగులు రాష్ట్రగా ఉన్న తెలంగాణ కేసీఆర్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేస్తే... ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని ఆ అప్పు దాదాపు 10 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ తలపైన 2 లక్షల రూపాయలకుపైగా అప్పు భారం మోపారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇయ్యలేని పరిస్థితి నెలకొనడంతోపాటు అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణకు తీసుకురావడం దుర్మార్గం"అని విమర్శించారు. "లక్షల కోట్ల రూపాయల అప్పు చేసినా 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామనే హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక పూర్తిగా చేతులెత్తేసింది. రైతుల, మహిళల, నిరుద్యోగుల, వృద్దుల, ఉద్యోగుల, విద్యార్థులుసహా అన్ని వర్గాల ఆశలను కాంగ్రెస్ పార్టీ అడియాశలు చేసింది. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సాధించిందేమైనా ఉందంటే... అది గుండు సున్నా...ఇంకా కాంగ్రెస్ భాషలోనే చెప్పాలంటే 'గాడిద గుడ్డు' మాత్రమే సాధించింది"అని ఎద్దేవా చేశారు

# బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే

మొదటిపేజీ తరువాయి...

తెలంగాణ ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించిందని, నీతి, నిజాయితీలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీకి మాత్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కిషన్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మందికి పైగా ఆత్మబలిదానాలు చేసుకున్నారని, వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "నీళ్లు, నిధులు, నియామకాలు" అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్, వాటిని తెలంగాణ ప్రజలకు కాకుండా తమ కుటుంబానికి, పార్టీ నాయకులకు పంచిపెట్టిందని ఆరోపించారు. "బంగారు తెలంగాణ కాలేదు కానీ, కేసీఆర్ కుటుంబం మాత్రం బంగారమైంది" అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని, పాలనలో ఎలాంటి మార్పు లేదని దుయ్యబట్టారు. "నిన్న కేసీఆర్ తెలంగాణ పాలిట దెయ్యం అన్న సోనియా గాంధీ, ఇవాళ రేవంత్ రెడ్డికి దేవత అయ్యారు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా?" అని ప్రశ్నించారు. దోపిడీలో, దగా చేయడంలో రెండు పార్టీల మధ్య తేడా లేదని, అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు.

తెలంగాణ ఏర్పాటు కోసం బీజేపీ చిత్తశుద్ధితో పోరాడిందని, పార్లమెంటులో తెలంగాణకు మద్దతుగా నిలిచిందని గుర్తుచేశారు. అనేక రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వాలు మూడోసారి, నాలుగోసారి అధికారంలోకి వస్తున్నాయంటే, దానికి కారణం అంకితభావంతో, నీతి నిజాయితీలతో పనిచేయడమేనని అన్నారు. "తెలంగాణ అభివృద్ధి బాధ్యతను నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో బీజేపీ తీసుకుంటుంది. సకల జనుల ఆకాంక్షలను నెరవేరుస్తాం. తెలంగాణ అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వం" అని హామీ ఇచ్చారు. ఈ రెండు అవినీతి పార్టీలను పాతరేసి, బీజేపీ జెండా ఎగరేయాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి...

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా తదితరులు తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోందని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నా అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు నేతలు తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులను వాడాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్



మహబూబాబాద్, ప్రతినిధి (జూన్ 2): క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులను వాడినట్లయితే పూర్తిగా క్షయ వ్యాధి నయమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణం లోని స్థానిక సబ్ జైలు లో నిర్వహించిన ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్క పౌరుడు స్వచ్ఛంద సంస్థలు, అధికారులు పాటు పడాలని పేర్కొన్నారు. క్షయ లక్షణాలైనా ఆకలి మందగించడం బరువు తగ్గడం సాయంత్రం పూట జ్వరం రావడం చాతిలో నొప్పి రావడం లాంటి లక్షణాలు ఉన్నవారు స్థానిక ఆరోగ్య కేంద్రంలో తేమడ పరీక్ష చేయించుకుని క్షయ వ్యాధి ఉందా లేదా అని నిర్ధారణ చేసుకొని ఒకవేళ క్షయ వ్యాధి ఉన్నట్లయితే ఆరు నెలల పాటు పూర్తిగా మందులను వాడినట్లయితే ఆ వ్యాధి గ్రస్తుడు పూర్తిగా కోలుకుంటారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా నిశ్చయ పోషణ యోజన కింద క్షయ వ్యాధి గ్రస్తునిగా గుర్తించి నట్లయితే వారికి నెలకు 1000 రూపాయల చొప్పున పోషణ నిమిత్తము అందిస్తున్నామని, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తో న్యూట్రిషన్ కిట్ లను కూడా అందిస్తున్నామని, మందులు కూడా పూర్తిగా ఉచితమని వ్యాధిగ్రస్తులకు వారి ఇంటి వద్దనే మందులను అందజేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ కుమార్ మాట్లాడుతూ టీబీ వ్యాధిని ఎలిమినేట్ చేయటంలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు ఇన్చార్జి సూపర్డెంట్ బిక్షపతి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ నర్మదా, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, టీవీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వారి ఆశయ సాధనకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

మొదటిపేజీ తరువాయి...

జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ తృణప్రాయంగా త్యజించారు.నావల్లనైనా తెలంగాణ రాష్ట్రం రావాలి" విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డిలాంటి వందలమంది ప్రాణాలర్పించారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని కేసీఆర్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ.. ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మంది ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారని ఉద్యమకారులు చెబుతున్నారు. అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం.. విలువైన ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను ఉజ్వలంగా స్మరించుకోవాలి... బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంతప్పకుండా ఆదుకుంటుందని అన్నారు. తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో... వారి ఆశయ సాధనకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం. వందలాది అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేలా... వీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మా వంతుగా కృషి చేస్తామని అన్నారు.

# పరాగ్వే అధ్యక్షుడు ఇండియా పర్యటన

మొదటిపేజీ తరువాయి...

ఈ పర్యటనలో పరాగ్వే అధ్యక్షుడుతోపాటు మంత్రులు, సీనియర్ అధికారులు, వ్యాపార ప్రతినిధులతో కూడిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం కూడా భారత్‌కి చేరుకుంది. సెప్టెంబర్ 13, 1961 నుంచి పరాగ్వే, భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలున్నాయి. అప్పటి నుంచి ఇరు దేశాలు వాణిజ్యం, వ్యవసాయం, ఔషధాలు, సమాచార సాంకేతిక రంగాలలో సహకారం ఉంది. లాటిన్ అమెరికాలో భారత్‌కి పరాగ్వే కీలక భాగస్వామి ఉంది. ఆటోమొబైల్ ఔషధ రంగాలలో అనేక భారతీయ కంపెనీలు పరాగ్వేలో ఉన్నాయి.

# నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల..

మొదటిపేజీ తరువాయి...

రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని రంగాలలో సంక్షేమాభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని పవన్ కళ్యాణ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక దశాబ్దాల కాలపు కొట్లాటకు, నాలుగు కోట్ల ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు నేడు.సుదీర్ఘ స్వప్నం.. సాకారమైన సుదినం నేడు.'తెలంగాణ వచ్చుడో ..కేసీఆర్ సచ్చుడో..కేసీఆర్ శవయాత్రో..తెలంగాణ జైత్రయాత్రో' అంటూ నినదించిన కేసీఆర్ గారు గమ్యాన్ని ముద్దాడే వరకు విశ్రమించలేదు. సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ..రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అని హరీష్ రావు రాసుకొచ్చారు.

# దేశవ్యాప్తంగా నాలుగు వేల కరోనా కేసులు..

మొదటిపేజీ తరువాయి...

ఈ ఏడాది జనవరి నుంచి కరోనావల్ల 32 మంది చనిపోయారని ఆరోగ్య మంత్రిత్వశాఖ లెక్కలు తెలిపాయి. ప్రస్తుతం అత్యధికంగా కోవిడ్ కేసులు దేశ రాజధాని ఢిల్లీలో 483, కేరళలో 1,435, మహారాష్ట్ర 506, పశ్చిమబెంగాల్ 331 కేసులు నమోదయ్యాయి. కాగా కోవిడ్ కేసుల వల్ల తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ సూచించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలైన ఆక్సిజన్ ప్లాంట్స్, ఐసియు బెడ్స్ వంటి వాటిపై సమీక్షించినట్లు ఆయన తెలిపారు. కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఉంటే వారిని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాలని, డాక్టర్ చెప్పిన విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని కర్ణాటక ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రభుత్వ ప్రయివేటు స్కూళ్లకు సర్క్యులర్ జారీ చేసింది.



# రాజ్ ఠాకూర్ ను కలిసి ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన.. ఐఎన్టీయూసీ నేతలు

**- కార్మికులకు ఏ కష్టం రాకుండా చూసుకోవాలని హితవు**

**- కాంగ్రెస్ అంటేనే కార్మిక వర్గ ప్రభుత్వం**

**రామగుండం :** తెలంగాణ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎన్టియుసి అర్జీ టు వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్,సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాలిగామ మల్లేష్, సెంట్రల్ నాయకులు కొక్కిరాల శ్రీనివాస్ లు సోమవారం నాడు కలిసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ తెలంగాణ పోరాట వెలుగులో సింగరేణి కార్మిక వర్గం కోసం, వారి శ్రేయస్సు కోసం పనిచేయాలని ఆయన నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్మిక వర్గ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. కార్మికులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నాయకులుగా మీరంతా ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉండి పనిచేయాలని సూచించారు.





## సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డు షెడ్యూల్

# ఖరారు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ : 02: సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డు షెడ్యూల్ ఖరారు చేయాలనీ అర్హులైన దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం నాడు కొత్తగూడెం లో సింగరేణి సీఎం డి ఎన్ బలరాం (ఐఆర్ఎస్)కి వినతిపత్రం అందజేసినట్లు మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఎండి ని కలిసిన సందర్భంగా మొక్కను అందజేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సిఎండిగా గౌరవ బలరాం బాధ్యతలు స్వీకరించినప్పటి నాటి నుండి సింగరేణి అన్ని శాఖల పనితీరును మెరుగుపరచడంకోసం ప్రక్షాళన చర్యలు చేపట్టడలో కొత్త గనుల అనుమతులు ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించడంలో మరియు సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకతలలో సంస్థకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించే దిశగా అన్ని ఏరియాల కార్మికులను నేరుగా కలసి వారితో అభిప్రాయాలు పంచుకోవడం సంస్థ స్థితి గతులను వారికి వివరించటం వారితో మమేకమై పనిచేయటం అభినందనీయమని కొనియాడారు. సింగరేణి సంస్థ కేవలం ఒక బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా సింగరేణి సంస్థను ఇతర రంగాలలో కూడా విస్తరించడానికి ఎండి చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలు ప్రభుత్వం సంబంధాలు అభినందనీయం అలాగే తెలంగాణ రాష్ట్ర నేషనల్ మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ ఎం డి సి) విభాగంలో ఇతర ఖనిజనాలను వెలిగితీతకు కూడా సింగరేణి విస్తరిస్తే ఇంకా చాలా బాగుంటుందని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు బాబురావు తెలిపారు. ఇక పచ్చదనం పెంపొందించేందుకు ఆయన చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలు మొక్కలాగే వారు కూడా మౌనంగా ఎదగటం మాలాంటి వారికి మరింత స్ఫూర్తిదాయకం... అలాగే కార్మిక సంఘాల నాయకులే కాదు కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఇతరులు కూడా ఆయన్ని కలిగిన సందర్భంగా చాలా సంతోషంగా తమ అనుభూతిని వ్యక్తం చేస్తారని బయటకు వచ్చినవారు మా పెద్ద కొడుకును కలిసాము అన్న సంతృప్తిని అనేక సందర్భాల్లో నేను విన్నాను థాంక్యూ సార్ సంస్థ మనుగడ పురోగతి కోసం నిత్యం ఎన్నో కార్యక్రమాలతో వారు అలసిపోవచ్చు గాక కానీ వారు కార్మిక కుటుంబాలతో ఎప్పుడో కలసిపోయారని ఆయన ప్రశంసించారు. బలరాం సార్ ఓ సింగరేణియన్ హాట్సాఫ్ సార్ అంటూ అభినందించారు. ఇక సమస్య ప్రస్తావన విషయానికొస్తే గత మూడు నెలలుగా కార్పొరేట్ మెడికల్ బోర్డు (%జవీదీ%) ప్రక్రియ నిలిచిపోవడంతో బోర్డుకు దరఖాస్తు చేసుకున్నవారు ఆందోళనకు గురవుతున్నారనీ గత ఆరు నెలల క్రితం హైదరాబాద్ హయర్ సెంటర్ కి రిఫర్ చేయబడ్డవారు ఆరోగ్య పరీక్ష ఫలితాలు నివేదికలు సమర్పించి కూడా ఇంకా ఎప్పుడు బోర్డు కు పిలువు వస్తుందని ఎదురుచూస్తున్నారనీ. అసలే అనారోగ్యం ఇంతకాలం వేతనాలు లేక ఏమైతదో తెలియక వారు వారి కుటుంబ సభ్యులు కూడా తీవ్ర ఆందోళనకు మరియు మనోవేదనకు గురవుతున్నారన్నారన్నారు. జాప్యానికి కారణం ఏమైనా రిఫరల్ కేసుల పరిస్థితి ఎండి లాంటి పెద్దలకు తెలియంది కాదనీ దయచేసి మానవతా దృక్పథంతో వీలైనం త త్వరగా మెడికల్ బోర్డు షెడ్యూల్ తేదీ ఖరారు చేయాలని అప్లై చేసుకున్న అర్హులకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు చేపట్టా ల్సిందిగాకోరారు. అలాగేమెడికల్ బోర్డు ప్రక్రియజరిగే రెండు రోజులు బోర్డుకు హాజరయ్యే కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా కూడా చూడాలని కోరుతున్నాను సింగరేణి వైద్యశాలలో మందుల కొరత నివారణకు కూడా తగు చేపట్టాలని కోరారు ఎండి సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**దరఖాస్తుదారులకు న్యాయం చేయాలి**
**సింగరేణి సీఎం డి ఎన్ బలరాం (ఐఆర్ఎస్)కి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**
**మొక్కను అందజేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బాబురావు**

## అధికారుల నిర్లక్ష్యం..

# జాతీయ జెండాకు అవమానం



శంకరపట్నం : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగింది. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశిల్దార్ కే.సురేఖ జాతీయ జెండాను ఎగురవేసే క్రమంలో జాతీయ జెండాకు కట్టిన దారం చిక్కుముడి పడి విచ్చుకోకపోవడంతో కాసేపు ప్రయత్నించిన తర్వాత జెండాను కిందికి దించి మళ్లీ ఎగురవేశారు. దీంతో కార్యక్రమానికి వచ్చిన ప్రజాప్రతినిధులు తహశీల్దార్ కార్యాలయ అధికారులు సిబ్బంది పై అసహనం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వేడుకలలో కనీసం జెండా ఎగురవేసే విధానం కూడా తెలియకపోతే ఎలా అని పలువురు గుసగుసలాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీకి ఓయూ డాక్టరేట్

హైదరబాద్ : ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో జి. ఝాన్సీ డాక్టరేట్ సాధించారు. డాక్టర్ ఎన్.వి. ప్రసాద్ పర్యవేక్షణలో ఎలక్ట్రికల్ స్టడీస్ ఆన్ ఇంటర్ గ్రోత్ ఆఫ్ ఫెర్రో ఎలక్ట్రిక్ మెటీరియల్స్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి ఝాన్సీ సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆమెకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరబాద్ నగరంలోని జగద్గిరిగుట్ట ఎన్టీఆర్ నగర్ కు చెందిన జి.ఝాన్సీ తన పరిశోధన పూర్తిచేసే క్రమంలో రూపొందించిన పలు పరిశోధనా పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లలో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా ఆమెను పలువురు అధ్యాపకులు, అధికారులు అభినందించారు.

# తలనొప్పిగా మారుతున్న సిస్టర్స్..

హైదరాబాద్, : రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వింత పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా పార్టీల్లో చెల్లెళ్ల పోరు నాయకులకు తలనొప్పి తెచ్చి పెడుతోంది. నిన్న మొన్నటి వరకూ వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన సొంత చెల్లెలు వైఎస్ షర్మిల రెడ్డి నుంచి తిరుగుబాటు ఎదురైతే ఇప్పుడు తెలంగాణలో టిఆర్ఎస్ భవిష్యత్ నాయకుడు కేటీఆర్‌కు చెల్లెలు కవిత రూపంలో ఇంటిపోరు మొదలైంది. తెలంగాణ ఉద్యమం సమయం లో "జాగృతి " పేరుతో తెలంగాణలో సాంస్కృతిక పునరుజ్జీ వన కార్యక్రమాలతో తన వంతు కృషి చేసిన కవిత ప్రస్తుతం పార్టీలో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. తన తండ్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కు "డాడీ.. నీకో లేఖ " అంటూ పార్టీలో జరుగుతున్న కొన్ని తప్పులు అని తన భావించిన అంశాలపై లేఖ రాశారు. ముందు అది ఫేక్ అని అందరూ భావించినా ఆ లేఖను తానే రాసినట్టు తర్వాత ఆమె స్పష్టం చేశారు. ఇది పార్టీలో తీవ్ర సంచలనం సృష్టించింది.కవిత లెటర్ పై మొదట్లో సాఫ్ట్ గా స్పందించిన టిఆర్ఎస్ నేతలు తర్వాత స్వరం పెంచారు. కవిత కూడా తానేమి తగ్గనట్టు గా బీఆర్ఎస్ ను బిజెపిలో కలిపేసే కుట్ర జరుగుతుందంటూ మరో బాంబు పేల్చారు. అయితే ఇదంతా పార్టీ నాయకత్వంలో తనకు సరైన స్థానం లభించడం లేదంటూ ఆమె భావించడమే కారణం అని స్పష్టమవుతోంది. తనకు ప్రాధాన్యత తగ్గడంలో అన్న కేటీఆర్ కారణమని ఫీల్ అవడమే రీజన్ అని ఎనలిస్ట్ లు అంటున్నారు.తండ్రి చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్న కవిత ఆరోపణలు ప్రధానంగా కేటీఆర్ ను ఉద్దేశించే అనే ప్రచారం రాజకీయ వర్గాల్లో బలంగా కొనసాగుతోంది. ఆమె లిక్కర్ స్కామ్ లో జైలుకు వెళ్లినప్పుడు తనపై లేనిపోనివి చెప్పి తన తండ్రి మనసు విరిచేసారని ఆమె నమ్ముతున్నట్టు కొన్ని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దానికి నిన్న మొన్నటి వరకు ఈ చర్చ బీఆర్ఎస్ లో భవిష్యత్ నాయకత్వ చర్చ కేటీఆర్ లబ హరీష్ రావు అన్నట్టు సాగేది. కానీ ఇప్పుడు సడన్గా అది కేటీఆర్ వర్సెస్ కవితగా మారిపోయింది.ప్రస్తుతం కవిత వెనక్కి రాలేనంతగా పార్టీకి వ్యతిరేకంగా ముందుకు



వెళ్లిపోయారు. దానితో త్వరలోనే ఆమె సొంత పార్టీపై ప్రకటన చేయబోతున్నట్టు తెలంగాణలో చాలా బలంగా ప్రచారం జరుగుతోంది. తండ్రి రాజకీ య వారసత్వం తనకే అంటూ బలంగా నమ్ముతున్న కేటీఆర్ కు ఒక విధంగా ఇది ఇబ్బంది తెచ్చిపెట్టే పరిణామమే.జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్ళినప్పుడు " అన్న వదిలిన బాణం " అంటూ పాదయాత్ర చేసిన షర్మిల తర్వాత కాలంలో నిరాదరణకు గురైన అనే అభిప్రాయంలో ఉన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆమెకు ఎలాంటి పదవి, రాజకీయ ప్రాముఖ్యత లభించలేదు. పైపెచ్చు ఆస్తులు విషయంలోనూ అన్నతో గొడవలు ఉన్నాయి. దానితో వైసీపీతో విభేదించి బయటకు వచ్చి ముందు తెలంగాణలో పార్టీ పెట్టారు. అది పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో కాంగ్రెస్ లో చేరి ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా తన అన్నను ఎన్నికల్లో ఢీ కొట్టారు.2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమికి ఏదో ఒక స్థాయిలో షర్మిల కూడా కారణమని ఒక అభిప్రాయం ఉంది. ఇప్పటికీ ఆమె తన అన్నను క్షమించలేదు సరికదా తన ప్రతి ప్రెస్ మీట్ లోనూ ఏదో ఒక రకంగా తన అన్నపై సెటైర్లు వేస్తూనే ఉన్నారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ లోనే ఇలా అన్నాచెల్లెళ్ల పోరు ఉ ందనుకుంటే.. ఇప్పుడు కేటీఆర్ లబ కవిత రూపంలో తెలంగాణలోనూ కొత్త ఇంటి పోరు మొదలైంది. మరి రానున్న రోజుల్లో ఇది మరెన్ని తిరుగుతుందో చూడాలి.

# 70శాతం ముస్లిం మహిళల్లో విటమిన్-డీ లోపం..!

## అసలు కారణం ఏంటంటే..?



జౌన్‌పూర్‌లోని ఉమానాథ్ సింగ్ అటానమస్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం చేసిన పరిశోధనలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. 70శాతం మంది ముస్లింలు విటామిన్-డీ లోపంతో బాధపడుతున్నారని.. మరో 30శాతం మంది హిందూ మహిళలు వెన్నునొప్పి, వివిధ ఎముకల సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు పరిశోధనలో గుర్తించారు. ఎముకల సాంద్రత తగ్గడం వల్ల పగుళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు తెలిపారు. మహిళలు సైతం ఈ విషయాన్ని గ్రహించరని.. కొన్ని సందర్భాల్లో ఎముకలు స్వయంచాలకంగా విరిగిపోతాయని తెలిపారు. ఉమానాథ్ సింగ్ అటానమస్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం సీనియర్ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమేశ్ కుమార్ సరోజ్ మార్గదర్శకత్వంలో ఈ పరిశోధన 100 మంది హిందూ, 100 మంది ముస్లిం మహిళలపై నిర్వహించారు. పరిశోధన డేటా ప్రకారం.. పది నుంచి 20 సంవత్సరాల మధ్య వయసు గల 60 మందిపైగా ముస్లిం బాలికలు ఫ్యాక్చర్ సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే, 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు గల దాదాపు 35 మంది మహిళలు ఎముక సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు. చాలా మంది మహిళలు ఆకస్మిక ఎముక పగుళ్ల సమస్యతో బాధపడుతున్నారని.. వైద్య పరిభాషలో దీన్ని ఆస్టియోమలేసియాగా పిలుస్తారని డేటా తెలిపింది. శరీరంలో విటమిన్ డీ పరిమాణం బాగా తగ్గిన సమయంలోనే ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. హిందూ మహిళల్లో ఈ సమస్య 70 శాతం తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. దీనికి ప్రధాన కారణం గ్రామాల్లో నివసించే చాలా మంది హిందూ మహిళలు పొలాల్లో పనిచేస్తుండడం వల్ల తగినంత సూర్యరశ్మి శరీరంపై పడడమే దీనికి కారణం. దీనికి విరుద్ధంగా ముస్లిం మహిళలు ఎక్కువ సమయం బురా? ధరించడం వల్ల సూర్యరశ్మిని శరీరాన్ని కాకపోవడం వల్ల విటమిన్-డీ స్థాయి తగ్గుతుందని పరిశోధనలో తేలింది. డాక్టర్ సరోజ్ బృందం నిర్వహించిన ఈ అధ్యయనంలో ఆస్టియోమలేసియా రోగులకు సాధారణంగా వెన్నునొప్పి, కండరాల ఉద్రిక్తత, తిమ్మిర్లు, చిరాకు వంటి సమస్యలు ఉ ంటాయని గుర్తించారు. ఎముకలు బలహీనపడతాయి. చాలామంది సాధారణ ఆరోగ్య సమస్యలుగా భావిస్తారని, నొప్పుల నివారణకు మందులు లేదంటే మల్టీ విటమిన్ల వంటి మందులను మాత్రమే తీసుకుంటారని డేటా పేర్కొంది. ఎక్స్-రే, విటమిన్-డీ ప్రత్యేక పరీక్షలు చేసినప్పుడు అసలు వ్యాధి గుర్తించలేరన్నారు. సమస్య నుంచి బయపటపడేందుకు ఉ దయం, సాయంత్రం తేలికపాటి సూర్యకాంతిలో వ్యాయామం చేయడం.. ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పాలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. అయితే, శీతల పానీయాలను ఎక్కువగా తీసుకోకూడ దని చెబుతున్నారు. వాస్తవానికి శరీరంలో విటమిన్ డీ స్థాయి మిల్లీలీటర్‌కు 30 నుంచి 100 నానోగ్రాములు ఉండాలి. జౌన్‌పూర్‌లో ని చాలా మంది మహిళల్లో, ఈ స్థాయి 20 కంటే తక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. ఇది చాలా తీవ్రమైన పరిస్థితని.. ముస్లిం మహిళలు తీవ్రమైన ఎముకల సంబంధిత వ్యాధులతో ఎక్కువగా ప్రభావి తమవుతున్నారని డేటా పేర్కొంది. 70 శాతం కంటే ఎక్కువ మంది ముస్లిం మహిళలు ఆస్టియోమలేసియా అనే వ్యాధితో బాధపడుతున్నా రని పరిశోధనలో తేలింది. హిందూ మహిళల్లో ఈ సమస్య తక్కువగా ఉందని, ముస్లిం మహిళలు ఈ వ్యాధి బారినపడుతున్నారని ప్రొఫెసర్ డాక్టర్ ఉమేష్ కుమార్ సరోజ్ తెలిపారు.

# బెడ్‌లు ఖాళీగా లేవంటూ చికిత్సనందించని వైద్యులు

## అత్యాచార బాధితురాలి మృతి



పాట్నా : బెడ్‌లు ఖాళీగా లేవంటూ అత్యాచారానికి గురైన తొమ్మిదేళ్ల దళిత బాలికకు చికిత్సనందించేందుకు వైద్యులు నిరాకరించారు. కత్తిపోట్లతో బాలికకు తీవ్రరక్తస్రావమవుతున్నా పట్టించుకోలేదు. సరైన చికిత్సఅందకపోవడంతో ఆ బాలిక ఆదివారం మరణించింది. బీహార్‌లో జరిగిన ఈ ఘటనపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నితీష్ కుమార్ నేతృత్వంలోని బిజెపి-జెడి (యు) కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలు, వైద్య సేవలు అగమ్యగోచరమని దుయ్యబట్టాయి. వివరాల ప్రకారం.. బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో తొమ్మిదేళ్ల బాలిక తన తల్లితో నివసిస్తోంది. స్థానికంగా చేపలు విక్రయించే నిందితుడు రోహిత్ సాహ్నీ స్నాక్స్ ఇస్తానంటూ ఆ బాలికను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. ఆ తర్వాత గొంతు కోసి అక్కడి నుండి పారిపోయాడు. కుమార్తె కనిపించకపోవడంతో ఆమె తల్లి వెతకడం ప్రారంభించింది. పొరుగున ఉన్నవారు బాలిక సాహ్నితో సైకిల్‌పై కనిపించిందని తెలిపారు. సాహ్నిని గట్టిగా నిలదీయడంతో బాలిక ఆచూకీ వెల్లడించాడు. ఆ ప్రాంతంలో తొమ్మిదేళ్ల చిన్నారి తీవ్ర గాయాలతో అర్ధనగంగా కనిపించింది. వెంటనే బాలికను ముజఫర్‌పూర్‌లోని శ్రీకృష్ణ మెడికల్ కాలేజీ మరియు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం వారు పాట్నా మెడికల్ కాలేజీ అండ్ ఆస్పత్రికి (పిఎంసిహెచ్) తీసుకువెళ్లాల్సిందిగా సూచించారు. పిఎంసిహెచ్‌లో బెడ్ అందుబాటులో లేదంటూ వైద్యులు ఆరుగంటల పాటు చికిత్సనందించేందుకు నిరాకరించారు. బాలికకు తీవ్ర రక్తస్రావమవుతోందంటూ కుటుంబసభ్యులు అభ్యర్థించడంతో కొన్ని గంటల తర్వాత ఆస్పత్రిలో చేర్చుకున్నారు. అయితే చికిత్స పొందుతూ మరుసటి రోజే బాలిక మరణించింది. ఈ ఘటనపై బాలిక కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో చికిత్సనందించకపోవడంతో తమ కుమార్తె మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'చైర్' కుమార్ క్రూరమైన మరియు నిర్లక్ష్య వ్యవస్థ గెలిచింది. ముజఫర్‌పూర్ బాధితురాలి కుమార్తె ఓడిపోయిందని ఆర్‌జెడి మండిపడింది. ధనిక మరియు పేదల మధ్య తేడాను గుర్తించే వ్యవస్థ గెలిచింది. మానవత్వం ఓడిపోయింది అని ఎక్స్‌లో పేర్కొన్నారు. బాలికపై జరిగిన దారుణం, చికిత్సలో నిర్లక్ష్యం సిగ్గుచేటు అని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికకు సకాలంలో చికిత్సనందించివుంటే కాపాడగలిగేవారని, కానీ బిజెపి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం బాలికపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. బాలికకు భద్రత కల్పించడం గురించి ఇక చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. నిందితునిపై కఠిన చర్యలు తీసుసకోవాలని డిమాండ్ చేశారు.

# డాలస్ సభ విజయవంతం..

## జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించిన ఎన్ఆర్ఐలు

హైదరాబాద్: బీఆర్ఎస్ అంటేనే భారీ బహిరంగ సభలకు పెట్టింది పేరు. భారీ బహిరంగ సభలు నిర్వహించడంలో బీఆర్ఎస్‌కు సాటి మరెవ్వరూ లేరు. వేదిక ఏదైనా.. జనసమీకరణలో సరికొత్త రికార్డులు సృష్టించడం ఆనవాయితీగా వస్తున్నది. ఇటీవల హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభే దీనికి నిదర్శనం. తాజాగా అమెరికాలోని డాలస్‌లో నిర్వహించిన సభకూ జనం పోటెత్తారు. దేశం కాని దేశంలో సభను నిర్వహించినప్పటికీ ఎన్ఆర్ఐలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డాక్టర్ పెప్పర్ ఎరీనాలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు అమెరికావ్యాప్తంగా నుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తరలివచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలతో సభాస్థలి గులాబీమయమైంది. జై తెలంగాణా నినాదాలతో సభా ప్రాంగణం మారుమ్రోగింది. గులాబీ జెండాలు, తెలంగాణ ఆట, పాటలతో ఎన్ఆర్ఐలు సందడి చేశారు. ప్రవాస చిన్నారులు, మహిళలు తెలంగాణా సంస్కృతిని ప్రతిబింబించే నృత్యాలతో అలరించారు. బతుకమ్మ పాటలకు కోలాటాలు ఆడుతూ మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. కేటీఆర్ స్పీచ్‌కు మంచి స్పందన లభించింది.




తెలంగాణ మట్టివాసనను అమెరికాకు మోసుకొచ్చిన ప్రవాసులు తమ శ్రమను, సమయాన్ని అభివృద్ధికి వినియోగించడం ఆనందించాల్సిన విషయమమని ఎన్ఆర్ఐలను ఉద్దేశించి కేటీఆర్ అన్నప్పుడు చప్పట్లతో మారుమ్రోగింది. తెలంగాణా రత్నాలుగా, భరతమాత ముద్దుబిడ్డలుగా, తెలుగుతేజాలుగా అమెరికాలో అందరూ రాణించాలని, తెలంగాణా నినాదాన్ని గట్టిగా-గర్వంగా చాటిచెప్పాలని చెప్పడంతో సంబురపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ అమెరికా విభాగం అధ్యక్షుడు తన్నీరు మహేష్ స్వాగతోపన్యాసం చేశారు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ మహేష్ బిగాల సభికులకు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే

### బడుగుల లింగయ్యయాదవ్




సూర్యాపేట, జూన్ 2 : తెలంగాణ ప్రజల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిన కేసీఆర్ 2001లో బీఆర్ఎస్ పార్టీని స్థాపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి నాంది పలికారని, కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని 36 పార్టీలను ఒప్పించి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించినట్లు మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లుతో కలిసి ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలను, బీఆర్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. సాగునీరు, తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, నిరుపేద విద్యార్థులకు గురుకులాలను ఏర్పాటు చేసి బడుగు, బలహీన సబ్బండ వర్గాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు కేటాయించి తెలంగాణను అన్ని రంగాల్లో దేశానికి రోల్ మోడల్ చేసినట్లు తెలిపారు. నేడు తెలంగాణలో ముఖ్యమంత్రి, మంత్రులు తమ పదవులు కేసీఆర్ చలువే అని గుర్తుంచుకోవాలన్నారు. అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తంగా తయారయిందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు దోచుకునే పనిలో ఉన్నారని, కమీషన్లు లేనిదే పనులు చేయడం లేదన్నారు. పదేళ్లపాటు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న కేసీఆర్ ను ప్రజలంతా నేడు దేవులాడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మాజీ జడ్పీటీసీ జీడీ భిక్షం, పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేఘా పై నిషేధమా?

పేరుకు తగ్గట్టుగానే మేఘా అమెరికా గడ్డమీద ఘర్జించింది. ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని, అందుకు సహాయపడుతున్న అమెరికా విద్యాలయాల పరిశోధనలను ప్రశ్నించింది. కేవలం మాటలతోనే కాదు, రూపంతో కూడా పాలస్తీనాకు సంఘీభావంగా నిలిచింది. పాలస్తీనా అంతటా కమ్ముకున్న కారుమబ్బులను చీలుస్తూ మేఘా ఎం. వేమూరి మాటలు తూటాల్లా తాకాల్సిన వారికి తాకాయి. ఇప్పుడు ఆ ధిక్కార స్వరం ప్రపంచమంతటా ప్రతి ధ్వనిస్తోంది. ఆమె స్వరాన్ని ఆందులోని నిజాన్ని కోట్లాది నెటిజన్లు వింటూ, తమ మిత్రులకు చేరవేస్తున్నారు. పాలస్తీనాలో కోల్పోతున్న పసిపిల్లల ప్రాణాలు చూసినప్పుడు మానవతవాదులు ఎంతగా ఘోషించారో, మేఘా గొంతు విన్నప్పుడు అంతగా పులకించారు. పాలస్తీనా కోసం తన వ్యక్తిగత భవిష్యత్తును ఫణంగా పెట్టిన నవ యవ్వన విజ్ఞాన వేత్త, వీరవనిత మేఘా ఎం. వేమూరి. ఆమె మూలాలు మన తెలుగు గడ్డపై వున్నందుకు గర్విద్దాం, ఆమె ధైర్యానికి జేజేలు పలుకుదాం.'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజా లో విశ్వవిద్యాలయాలు లేకుండా పోయాయి' అని అమెరికా, పాలస్తీనా విద్యావ్యవస్థల ద్వంద్వ స్వభావాన్ని ఒక్క వాఖ్యంలో మేఘా ప్రపంచానికి చాటారు. క్రమంగా కోల్పోతున్న ప్రపంచ ఆధిపత్యాన్ని తిరిగి పొందడానికి అమెరికా అధ్యక్షుడు బరితెగిస్తూ విపరీత చర్యలు ప్రకటిస్తుంటే, అదే గడ్డపై నిలిచి అమెరికా విద్యాలయాల పరిశోధనలు ఇజ్రాయిల్ హింసోన్మాదానికి ఎలా సహకరిస్తున్నాయో బద్ధలు కొట్టినట్లు మాట్లాడడం చిన్న విషయం కాదు. 56 ఇంచుల ఛాతి వుందని చెప్పుకునే అతిపెద్ద పాలకులే ట్రంపు నోటికి ఎదురు మాట్లాడలేక మౌనంగా తలదాచుకుంటుంటే మదించిన గజాన్ని అంకుశంలా నియంత్రించడానికి మేఘా ప్రయత్నించింది. ఇది యువతలో పెరుగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేకత కు ఒక ప్రతిరూపం. తాను మాట్లాడేది ఏమిటో, ఆ తర్వాత ఏమి జరుగుతుందో, తన భవిష్యత్ ఎలాంటి ప్రమాదంలో పడుతుందో స్పష్టంగా తెలిసి మాట్లాడడం వెనుక ఆమెలో, ఆమెలాంటి అనేక మంది యువతలో, విద్యాలయాల్లో మెదలుతున్న ఆలోచనలకు ప్రతిబింబం. ప్రపంచానికి ప్రాజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం అంటూ నీతులు చెప్పే అమెరికా వాటిని ఎలా కాలరాస్తోందో మేఘా, ఆమె కుటుంబంపైన విధించిన నిషేధ చర్యలు మరోసారి బట్టబయలు చేశాయి.

**మేఘా ఏం మాట్లాడింది?:** అమెరికాలో ప్రతిష్టాత్మకమైన మస్సాచ్ సెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)లో మే 29న గ్రాడ్యుయేషన్ వేడుక సందర్భంగా జరిగింది. ఈ విద్యాలయంలో సీటు రావడం, డిగ్రీ పూర్తి చేయడం ప్రపంచంలో చాలా కొద్దిమందికి దొరికే అరుదైన అవకాశం. మన తెలుగు సంతతికి చెందిన మేఘా కంప్యూటర్ సైన్స్, న్యూరోసైన్స్, లింగ్విస్టిక్స్ కోర్సులో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె ఎంఐటిలో 2025 సంవత్సరానికి క్లాసు ప్రెసిడెంట్‌గా (మన యూనివర్సిటీల్లో ఛైర్మెన్ హోదా) వుంది. గ్రాడ్యుయేషన్ వేడుకల్లో క్లాసు ప్రెసిడెంట్‌గా మాట్లాడే అవకాశం ఆమెకు వచ్చింది. తన భావాలను వ్యక్తం చేయడానికి ఇది సరైన సందర్భంగా ఆమె భావించింది. ఇజ్రాయిల్ దురాక్రమణకు గురవుతున్న పాలస్తీనాకు మద్దతుగా సాంప్రదాయ ఎరుపురంగు కెఫియే కండువా ధరించి 'మనం డిగ్రీలు పూర్తి చేసి భవిష్యత్‌లోకి అడుగిడుతున్న ఈ సమయంలో, గాజాలో విద్యాలయాలే లేకుండా పోయాయని' అంది. 'పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి మన దేశమే (అమెరికా) కాదు, మన కళాశాల కూడా అలాంటి దాడిని ప్రోత్సహించడానికి సహాయపడుతుండడం సిగ్గుగా వుంది'. ఎంఐటిలో చేస్తున్న కీలక పరిశోధనలు ఇజ్రాయిల్ దళాలకు సహయపడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ 'ఎంఐటి పరిశోధన సంబంధాలను కలిగివున్న ఏకైక విదేశీ సైన్యం ఇజ్రాయిల్' అని చెప్పింది. యువత మేధో విజ్ఞానం పాలస్తీనా వినాశానికి సహాయపడడాన్ని ఆమె ప్రశ్నించింది. 'పాలస్తీనాను భూమి నుండి తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని' ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిర్భీతిగా ప్రకటించింది. 'ఉద్ధేశపూర్వకంగా కార్యక్రమ సమయాన్ని, నియమాలను మేఘా ఉల్లఘంచిందని' ఎంఐటి యాజమాన్యం ఆమెను, ఆమె తల్లిదండ్రులను క్యాంపస్ నుండి బహిష్కరించారు. ఆ వెంటనే మన దేశంలో లాగే అక్కడ కూడా మత, జాతి ఉన్మాద ముష్కరులు మేఘా, ఆమె కుటుంబం పైన సోషల్ మీడియాలో వికృత ట్రోలింగ్ చేశారు. మరోవైపు ప్రపంచంలోని అనేక దేశాల యువత, విద్యార్థులు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు.

**చదువు-ఉద్యమం మేళవింపు మేఘన:** మేఘా తెలివైన విద్యార్థిని. ప్రపంచ ప్రఖ్యాత ఎంఐటి విద్యార్థి నాయకురాలు. ఆమె తాత్కాలిక ఆవేశంతో మాట్లాడిన మాటలు కావు అవి. గత కొన్ని సంవత్సరాలుగా పాలస్తీనాలో జరుగుతున్న జాతి దురహంకారం గురించి తాను వింటున్న, చూస్తున్న ఘటనలకు మేధోవంతురాలి స్పందన అది. జార్జియాలోని అల్ఫారెట్టాలో పుట్టిపెరిగిన మేఘా ప్రాథమిక విద్య అక్కడే పూర్తి చేసింది. విద్యార్థి దశలోనే జోర్డాన్‌లోని హైస్కూల్ విద్యార్థుల కోసం న్యూరోసైన్స్ పాఠ్యాంశాల కరికులమ్ రూపొందించింది. 2021లో అమెరికాలో నేషనల్ మెరిట్ అవార్డు సాధించి ఎంఐటిలో స్థానం దక్కించుకుంది. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి క్లాసు ప్రెసిడెంట్‌గా ఎన్నికై చదువుతోపాటు సామాజికస్పృహలో



ముందుంది. ప్రపంచాన్ని ముఖ్యంగా పాలస్తీనాలో జరుగుతున్న పరిణామాలను విజ్ఞతతో నిశితంగా పరిశీలించింది. భావాలను ధృఢపరుచుకుంది. సందర్భం వచ్చినప్పుడు స్పష్టంగా ప్రకటించింది. విద్యాలయాల్లో భిన్న దృక్పథాలు, ప్రశ్నించేతత్వం లేకుండా విజ్ఞానం వికసించదు. కళ్లెదురుగా జరుగుతున్న దుర్మార్గాలను, అన్యాయాలను, వాటి మూలాలను పరిశోధించడం, తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటించడం విద్యకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణాలని మేఘా గుర్తించింది, ఆచరించింది. ఆ మాత్రపు ప్రశ్నను కూడా ప్రపంచంలోని అనేక దేశాధినేతలు, వారి అనుయాయులు సహించలేకపోవడం నేటి వ్యవస్థలో వున్న అతిపెద్ద బలహీనత. కొద్ది నెలల క్రితం అమెరికాలోని ప్రిన్‌టన్ యూనివర్సిటీలో పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శనలో పాల్గొన్న 110 మంది విద్యార్థులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తమిళనాడుకు చెందిన అచింతన్ శివలింగన్ అనే అమ్మారు హసన్ సయ్యద్ అనే అబ్బాయి కూడా ఉన్నారు.

సామ్రాజ్యవాదం ఇంతగా నిర్బంధాలకు పాల్పడుతుందంటే దానికి ప్రతిఘటన పెరుగుతుందని స్పష్టమవుతుంది. మేఘాకు అండగా మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్ర ప్రభుత్వంలో తమకున్న పలుకుబడిని ఉపయోగించి ఆమెపై విధించిన నిషేధాన్ని తొలగించేందుకు తోడ్పడాలి. మహిళల హక్కుల గురించి మాట్లాడే పవన్ కల్యాణ్ ఈ ఘటనపై తక్షణం మాట్లాడుతారని ఆశిద్దాం. రాష్ట్రంలోని విద్యార్థులు, అభ్యుదయ, ప్రజాతంత్రవాదులు స్పందించి మేఘా ఎం వేమూరికి అండగా నిలుద్దాం.

## తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన సింగరేణి కాంటాక్ట్ కార్మికులు

### సింగరేణి కాంటాక్ట్ కార్మికుల ఆర్థిక సామాజిక స్థితిగతులపై నాయకులు ఆవేదన



మణుగూరు జూన్ 02 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మణుగూరు ఏరియా పివి కాలనీ మల్లారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మికులు తెలంగాణ తల్లి మెడలో పూలమాల వేసి తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ.. నీళ్లు నిధులు నియామకాలు ప్రధాన లక్ష్యంగా దీర్ఘకాలం సాగిన తెలంగాణ పోరాటంలో అనేకమంది అమరులు అయ్యారని వారి త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు నేటి వరకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుచేతనో పాలకులు కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపు సమస్యను క్రమబద్ధీకరణ సమస్యను పరిష్కరించలేదని ఆయన వాపోయారు. చిరు జీతాలతో కుటుంబ పోషణ ఎంతటి భారమైందో ఏ కాంటాక్ట్ కార్మికున్ని కదిలించినా కన్నీళ్లతో తమ కడుపులో కష్టాన్ని చెప్పుకుంటారని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదన్నారు. వచ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికన్నా తమ బ్రతుకుల్లో వెలుగు నింపాలని ఆయన ఆకాంక్షించారు ఈ సందర్భంగా అందరికీ తెలంగాణ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి హాతిరామ్, జి రమేష్, భోగి ఉపేంద్ర, వేముల మేరీ, రాంబాయి, నిర్మల, నాగేశ్వరరావు, నాగరాజు, మడకం మంగయ్య, బక్కయ్య, కారం భీమ్, గంట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

## మృతిడి కుటుంబాన్ని పరామర్శించిన ఓడితల ప్రణవ్ బాబు...

జమ్మికుంట జూన్ 2: జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తూ. గుండెపోటుతో మృతి చెందిన పూలాల కుమార్, నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా వారి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, లతోపాటు జమ్మికుంట పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అమరుల త్యాగ ఫలమే మన తెలంగాణ

**-తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు**
**-మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని ప్రతినిది జూన్ 02: ఎందరో త్యాగ ధనుల త్యాగ ఫలితం,అమరవీరుల పుణ్య ఫలమే మన తెలంగాణ అని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్బంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ అవమానాలు, అసమానతలను అంతం చేస్తూ... ఆత్మ గౌరవ ఉద్యమమే ఊపిరిగా...తెలంగాణ కల సాకారం కావడంలో అమరుల పాత్ర ఎనలేనిదని అన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన దేవత సోనియా గాంధీ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభలో తెలంగాణ ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టిన ఘనత దుద్దిళ్ల శ్రీధర్ బాబు దేనని అన్నారు. ఇప్పుడు దేశంలోనే అభివృద్ధిలో నంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రం దూసు కెళుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్,రావికంటి సతీష్ కుమార్, గడ్డం పోచం, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఆర్టిఐ మెంబర్ మంథని సురేష్, నాయకులు పెండ్రి సురేష్ రెడ్డి, మూల సరోజన, పురుషోత్తం రెడ్డి, వొడ్నాల శ్రీనివాస్, అజీమ్ ఖాన్, గోటికార్ కిషన్, పర్శవేని మోహన్, మేడ గొని రాజమౌళి గౌడ్, దాసరి గట్టయ్య, డిగంబర్,రామడుగు మారుతి రావు, మంథని విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, మాజీ కౌన్సిలర్లు వీ కే రవి, కుర్ర లింగయ్య, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4న మంథనిలో నైపుణ్య శిక్షణ, ఉద్యోగ కల్పన కార్యక్రమం ప్రారంభం

**-ఇంటర్ పాస్, డిగ్రీ పాసైన 25 ఏండ్ల లోపు యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులు**

మంథని ప్రతినిధి,జూన్ 02: తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, తెలంగాణ వారి ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ నిరుద్యోగ యువత కొరకు ఉద్యోగ అవకాశాలు - సంసిద్ధత అనే అంశంపై ఏడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈ నెల 4 వ తేదీన ప్రారంభించనున్నారు . శిక్షణ ప్రారంభోత్సవానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి ఎల్ వి ఎస్ ఎస్ సుబ్బారావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ జొన్నలగడ్డ సుధాకర్ ముఖ్య అతిథులుగా, పలు మల్టీ నేషన్ కంపెనీల హెచ్ ఆర్ లు, అధికారులు సహా విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 4 వ తేదీన శిక్షణ కార్యక్రమానికి సంబందించిన అవగాహన కల్పించడంతో పాటు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేయనున్నారు. తదనంతరం ఉద్యోగార్థులకు వారం రోజులపాటు మల్టీ నేషన్ కంపెనీ లచె ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్, లాజిస్టిక్స్, బ్యాంకింగ్ రంగమునకు సంబంధించిన సాంకేతిక శిక్షణ, సాఫ్ట్ స్కిల్స్ మరియు జాబ్ ఇంటర్వ్యూ సంసిద్ధత వంటి అంశాలపై వార%శీ% రోజుల పాటు నాణ్యమైన శిక్షణ అందించి మంథని పట్టణ యువతను ఉద్యోగులుగా చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి, 25 సంవత్సరాల లోపు ఉన్న యువతీ యువకులు ఈ శిక్షణ కార్యక్రమంలో పేరు నమోదు చేసుకోవడానికి అర్హులు. ఇతర వివరాల కొరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథనిలో సంప్రదించవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె కిషన్ ఓఝా పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9440036165, 9963730765 లో సంప్రదించాలన్నారు.



## ఉత్తమ ఉద్యోగులకు ఘనంగా సన్మానం



కమాన్ పూర్ (రామగిరి) జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఉత్తమ ఉద్యోగులు, కార్మికులను ఎంపిక చేయడం జరిగిందని జియం నాగేశ్వరరావు సోమవారం ఘనంగా సన్మానించారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు జియం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందులో కొత్తగూడెంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్ కు ఓసిపి-2 నుండి డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ వేముల అశోక్, ఎఎల్ పి నుండి డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్.కె.హుస్సేన్ షరీఫ్ లు ఎంపికయ్యారని వీరిని కొత్తగూడెంలో సోమవారం జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించబడునని, అయన తెలిపారు. అలాగే ఏరియా స్థాయి లో ఓసిపి-1నుండి ఇపి ఆపరేటర్ తాటికొండ శ్రీనివాస్, ఏఎల్ పి గని నుండి మల్టీ జాబ్ వర్కర్ యం. వెంకటేశ్ లు ఎంపిక కావడం జరిగినదని వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము నందు ఘనంగా సన్మానించారు .ఆనంతరం సంస్కృతి సంప్రదాయా జానపద గీతాలు, నృత్యాలు , తెలంగాణ రాష్ట్ర వివిధ రకాల వంటకాలు స్టాల్స్ నిర్వహించాటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఘనంగాఎపిఎ జీయం నాగెశ్వరావు సన్మానించారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

## ముఖ్యఅతిథిగా దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు..



జమ్మికుంట జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ముందు ఆలయ ఈవో సుధాకర్, ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థాన చైర్మెన్ రామారావు, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని బలిదానాలు చేసుకోవద్దని. తెలంగాణ ప్రజల ఆకాంక్ష సరైందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అందరిని ఒప్పించి మెప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను శ్రీమతి సోనియా గాంధీ, నెరవేర్చారని అన్నారు. కానీ 10 సంవత్సరాలలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని,కెసిఆర్ కుటుంబం బాగుపడింది కానీతెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేదన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదు వందలకు గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ,10 లక్షల వరకు పెంపు, రైతు రుణ మాఫీ, రైతు బరోసా, సన్న బియ్యం పంపిణీ, భూ భారతి, సుమారు 60,000 వేల ఉద్యోగాలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, రాజీవ్ యువ వికాస క్రింద యువతి యువకులకు సబ్సిడీ లోన్లు ఈ విధంగా ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజాపాలన లో ప్రజలకు అందిస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి మరియు మంత్రులు పాటు పడుతున్నారని కొనియాడారు, రాష్ట్రంలోని గ్రామాల్లో,మున్సిపాలిటీలో మౌలిక వసతులు చేపట్టడం కోసం అనేక నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు, ఇప్పుడు దొరల పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిషాల పరమేష్, గోలి కిరణ్, కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లేష్,రాజేందర్, రామ్ రెడ్డి, నగేష్, శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలోనే నిలిపింది కేసీఆర్



నర్సంపేట జూన్ 214 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పరిపాలనలో కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ముందు ఉంచాడని బి ఆర్ ఎస్ నేతలు కేసీఆర్ ను కొనియాడారు. 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినాయకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణ,అన్ని మండల కేంద్రాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పుట్టిన పార్టీగా బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రా సాధన కోసం ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాలు కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసి దేశంలోని మొదటి స్థానంలో నిలిపారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలు ఆవిష్కరణ చేసి అమరులకు నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల గ్రామ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వి ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్, : తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తున్నదని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వి ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వేడుకగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణాలలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి తెలంగాణ అమరవీరుల చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనుల ఫలితమే నేటి తెలంగాణ అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుండడం చాలా హర్షించదగ్గ విషయమని ప్రత్యేకంగా యువతకు ఎన్నో అవకాశాలు కల్పిస్తూ ఉపాధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం యువతకు గొప్ప వరమని చెప్పారు. రైతులు తెలంగాణ రాష్ట్రంలో కృషి చేస్తున్నారని అందుకు ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం తినుబండారాలకు గిడ్డంగులా మారాయని చెప్పారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం సబ్బండ వర్గాలకు, పేద ప్రజలకు రేషన్ కార్డులను జారీ చేయడం శుభ పరిణామమని, పేదరికం లేని తెలంగాణ రాష్ట్రంగా చూడడమే ప్రతి ఒక్కరు ధ్యేయంగా పెట్టుకోవాలని ఆ లక్ష్యం వైపు ప్రతి ఒక్కరు పయనించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ఆచార్య జయశంకర్ మార్గదర్శకాలను అనుసరిస్తూ, ప్రజాకవి కాళోజి నారాయణరావు ఆశయాల కనుగుణంగా ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగి భావితరాలకు తెలంగాణ ఆదర్శంగా ఉండే విధంగా పాటుపడి చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఆశయాలను ఏర్పరచుకొని సమాజంలో శాంతి స్థాపనకై కృషిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఆలపించినటువంటి పలు తెలంగాణ గేయాలు కవితలు అలరించాయి. ప్రాంగణాలు జై తెలంగాణ – జై జై తెలంగాణ, తెలంగాణ అమరవీరులకు జోహార్ జోహార్ అనే నినాదాలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.


# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చెయ్యాలి

## ఎం పి డి వో స్వరూప



కొడిమ్యాల,జూన్ 2: కొడిమ్యాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ స్థానిక ఎంపీడీఓ ఎ. స్వరూప గారు ప్రారంభించారు కొడిమ్యాల మండలంలో 444 ఇండ్ల మంజూరు చెయ్యడం జరిగిందని ఈ నెల 9 లోపు భూమి పూజ కార్యక్రమాలు కంప్లిట్ చేసుకొని పనులను ప్రారంభించుకొని నిర్మాణం త్వరతగతిన పూర్తి చెయ్యాలని సూచించారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాశం కిషన్ రెడ్డి, నేరెళ్ల మోహన్, ఎంపీవో వెంకటేష్, గృహ నిర్మాణ ఏఈ సింధు,గ్రామ పంచాయతీ ఈవో వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



మెట్ పల్లి జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని, తెలంగాణ ప్రజలు ఎన్నడూ మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, పుదరి నర్సాగౌడ్, కొమ్ముల సంతోష్ రెడ్డి, పన్నాల మాధవరెడ్డి, ఎర్రోళ్ల హనుమాన్లు, యామ రాజయ్య, తొగిడి అంజయ్య, ఆడెపు రమణ, షకీల్, షేక్ మామ జాకీర్, మహేందర్, జాజాల రాజగోపాల్, చరణ్ సింగ్ , పుల్ల రాజా గౌడ్, మొకీమ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి అమరుల స్వప్నాన్ని నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ


## -మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్రఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మంథని ప్రతినిధి, జూన్ 02:తెలంగాణా విద్యార్థి అమరుల స్వప్నాన్ని నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని లోని పోలీస్ స్టేషన్ దగ్గరలో గల కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద తెలంగాణ రాష్ట్ర అవతర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూజూన్ 2 స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజు ఆరున్నర దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరిన రోజు అన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటాలతో సాధించిన విజయమన్నారు. స్వేచ్ఛ,సమానత్వం,సంక్షేమం, అభివృద్ధితో విరా జిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజల కలలను నిజం చేస్తూ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కి తెలంగాణా ప్రజలు ఎల్లకాలం కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. స్వరాష్ట్ర సాధనలో సబ్బండ వర్గాలు, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పుష్కరకాలంలో అడుగులు వేస్తున్న క్రమంలో అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్యారూపం దాలుస్తున్నాయని అన్నారు. ఉద్యమ కారులు కళలు కన్న తెలంగాణ కోసం,ఉద్యమ కారుల ఆశయ సాధనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీ తప్పకుండ ముందుకు వెళ్తుంది అన్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో సీమాంధ్ర పాలకుల కుట్రలను తిప్పి కొట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణా బిల్ పాస్ చేసి తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో తన వంతు పాత్ర పోషించిన అప్పటి శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి,తెలంగాణా వాది,ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శశిభూషణ్ కాచే, ఏ.ఎం.సి చైర్మన్ శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి కూడుదుల వెంకన్న, ఊదరి శంకర్, మాజీ కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య, వీకే రవి, బజ్జూరి సమ్మయ్య, హనుమంతు, కూర లింగయ్య, కాంగ్రెస్ నాయకులు పేరవేన లింగయ్య, కొప్పుల భూమయ్య, రామ్ రెడ్డి, పరుషవేన మోహన్, అక్కపాక సదయ్య, సందీప్ మాజీ సర్పంచులు ఎరుకల మధు, స్వామి, బి శ్రీనివాస్, మేడ రాజయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్, క్రాంతి కుమార్, పెంద్రు విజయ్, రోడ్డ రాజేశ్వర్ రావు, కొత్తం శ్రీనివాస్, ఊట్ల అనిల్, భూగొండ రవి, మాజీ జెడ్పిటిసి మూల సరోజన, మహిళా నాయకురాలు హుస్సేన్ బి, మిరియాల విజయ, సుగుణ, తెలంగాణ ఉద్యమ నాయకులు గోగుల రాజిరెడ్డి, దిగంబర్ బెజ్జంకి, సాదుల శ్రీనివాస్, ఆరేంధ రాజిరెడ్డి, మిర్యాల రామ్ రెడ్డి, తోకల మల్లేష్, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నాయకురాలు మరియు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఆర్.జి 1 ఏరియాలో ఘనంగా "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు"

## ఆర్జీ-1 జిఎం శ్రీ లలిత్ కుమార్




గోదావరిఖని : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 ఆద్వర్యంలో ఉదయం జియం ఆఫీసు నందు ముఖ్య అతిధి ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ జెండా ఎగుర వేసి తెలంగాణ వేడుకలను ప్రారంభించడం జరిగినది. అనంతరం ముఖ్య అతిథులు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు తెలంగాణ తల్లి చిత్రపటమునకు, ప్రొఫెసర్ స్వర్గీయ శ్రీ జయ శంకర్ సార్ మరియు అమర వీరుల చిత్ర పటాలకు, అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ గీతాలపనతో వేడుకలను ప్రారంభించడము జరిగింది. అనంతరం వందలాది కళాకారులు ఆధికారులు, ఉద్యోగులతో జిఎం కార్యాలయం వద్ద పచ్చా జెండా ఊపి "తెలంగాణ రన్" ప్రారంభించడం జరిగినది. ఇట్టి "తెలంగాణ రన్" జిఎం కార్యాలయం నుండి చౌరస్తా, చౌరస్తా నుండి జియం ఆఫీసు వరకు ఘనంగా నిర్వహించటం జరిగింది. జిఎం కార్యాలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జియం మరియు అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి "తెలంగాణ రన్" జియం ఆఫీసు నుండి చౌరస్తా వరకు సాగగా ఇందులో వివిధ సాంస్కృతిక కళాకారులు ఒగ్గు డోలు విన్యాసాలు, నృత్య కళకారులు, భవాని పోతురాజుల వేషాలు, మహిళల డప్పు చప్పుళ్ళు, బోనాలు, కోలాటం, బతుకమ్మలు, డిజే సౌండ్ సిస్టంతో నృత్యాలు చేస్తూ వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి సమ్మర్ కోచింగ్ విద్యార్థులు, అధికారులు, యూనియన్ నాయకులు, సింగరేణి సేవా సమితి సభ్యులచే వివిధ సాంప్రదాయ ప్రదాన వేడుకలు ఆకట్టుకొన్నాయి. అనంతరం చౌరస్తాలో మానవ హారంగా నిలబడి కళకారుల నృత్యా విన్యాసాలతో హొరెత్తించారు. అనంతరం జియం ఆఫీసు వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జియం మరియు అధికారులు యూనియన్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పోరాట ఫలితం ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రం అని ఇది అమరవీరుల త్యాగ ఫలితమని బంగారు తెలంగాణ సాధనలో మన వంతు కర్తవ్యంగా నిర్దేశించిన లక్ష్యాల ఉత్పత్తి సాధించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం అని తెలిపారు. ఈ తెలంగాణను మన వంతు అగ్రభాగాన నిలుపుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఇట్టి వేడుకలలో అధిక సంఖ్యలో ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు మరియు పట్టణ ప్రాంత పురజనులందరూ పాల్గొని విజయ వంతం చేయటం జరిగింది. సాయంత్రం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం పలు సాంస్కృతిక కార్యాక్రమాలు, జబర్దస్త్ కళాకారులచే ఘనంగా కార్యక్రమం మరియు వివిధ రకాల రుచికరమైన వంటకాల స్టాళ్ళను ఏర్పాటు చేయటం జరిగిందని జీఎం తెలిపారు. ఈ కార్యక్రమములో జియం క్వాలిటీ బైద్య, ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు,సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, కర్ణ, జితేందర్ సింగ్, వరప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి గనుల ఫిట్ సెక్రటరిలు, సంక్షేమ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బిజిగిర్ షరీఫ్ దర్గాను సందర్శించిన హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్..



జమ్మికుంట జూన్ 2: జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్, గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల ఏడో తేదీ శనివారం నుండి ప్రారంభం కానున్నవి. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ శ్రీమతి మాధవి, మరియు జమ్మికుంట పట్టణ సిఐ ఎస్.రామకృష్ణ గౌడ్ దర్గాను సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి మరియు బందోబస్తు గురించి కమిటీకు సలహాలు,సూచనలు ఇచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చెప్పారు .ఈ సందర్భంగా దర్గా కమిటీ వారు హుజురాబాద్ ఏసిపి మాధవిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం , కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, కమిటీ సభ్యులు మొహమ్మద్ అబ్బాస్, ఇమ్రాన్, ఇర్ఫాన్, సమీర్, అక్రమ్, అజ్మత్,తదితరులు పాల్గొన్నారు...

# జండా ఎగరవేసిన చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి..



కమాన్ పూర్జూన్ 2: పాలకుర్తి మండలంలోని కన్నాల సింగల్ చైర్మన్ మనోహర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా పాలకుర్తి మండలం కన్నాల సింగల్ విండో కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండాను ఆయన సోమవారం ఎగురవేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2న స్వరాష్ట్ర స్వప్నం సహకారమైన రోజు అని ఎందరో త్యాగధ నుల ఫలితమే ప్రత్యేక తెలంగాణ అని అన్నారు . నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెల జరిగిన రోజు నీడని స్పష్టం చేశారు. మహనీయు ల ఆశయాలతో ఆశా సిద్ధ ఆత్మార్పణ ఫలితంగానే తెలంగాణ కింది అని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తో పాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ట్రంప్ అక్కసు ఎందుకో...

2025 జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత, అక్రమ వలసల నియంత్రణపై కఠిన విధానాలు అమలు చేయడం గమనార్హం. ఈ విధానాల ఫలితంగా, దాదాపు 1,100 మంది భారతీయ పౌరులు బహిష్కరణకు గురయ్యారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సంఖ్యలో 62% మంది వాణిజ్య విమానాల ద్వారా స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ బహిష్కరణలు అమెరికా?భారత్ మధ్య సన్నిహిత సహకారం ఫలితంగా జరిగాయని, అక్రమ మార్గాల ద్వారా అమెరికాలో ప్రవేశించిన వారి జాతీయతను ధ్రువీకరించిన తర్వాతే తిరిగి రప్పించడం జరుగుతుందని ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు.అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల బహిష్కరణ ప్రక్రియ క్రమబద్ధంగా, చట్టపరిధిలో జరుగుతోంది. జైశ్వాల్ వివరించిన విధంగా, బహిష్కరణకు గురైన వ్యక్తుల గుర్తింపు, జాతీయత ధ్రువీకరణ, స్వదేశానికి తిరిగి రావడానికి అవసరమైన ఏర్పాట్లు భారత ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఈ ప్రక్రియలో అమెరికా అధికారులతో భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లు నిరంతర సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ సహకారం ద్వైపాక్షిక సంబంధాలలో ఒక ముఖ్యమైన అంశంగా ఉంది, ఇది అక్రమ వలసలను నిరోధించడంలో రెండు దేశాల ఉమ్మడి నిబద్ధతను సూచిస్తుంది.అమెరికాలో భారతీయ విద్యార్థులు, ఎక్స్‌ఛేంజ్ విజిటర్ వీసా దరఖాస్తుదారులపై ఇటీవల వచ్చిన మార్గదర్శకాలను కూడా భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ట్రంప్ పరిపాలనలో వీసా నిబంధనలు కఠినతరం కావడంతో, విద్యార్థులు, ఇతర చట్టబద్ధ వీసా హోల్డర్లు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, విదేశాలలో ఉన్న భారతీయ విద్యార్థుల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. రాయబార కార్యాలయాల ద్వారా విద్యార్థులకు సలహాలు, సమాచారం, మరియు అవసరమైన సహాయం అందించబడుతోంది. ఈ చర్యలు విద్యార్థుల హక్కులను కాపాడడంతో పాటు, వారు చట్టపరమైన విధానాలను అనుసరించేలా ప్రోత్సహిస్తున్నాయి.అమెరికాతోపాటు, ఇరాన్‌లో తప్పిపోయిన ముగ్గురు భారతీయుల కోసం భారత ప్రభుత్వం ఆ దేశ అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ వ్యక్తుల కుటుంబ సభ్యులకు అన్ని రకాల సహాయం అందించడం ద్వారా మంత్రిత్వ శాఖ వారి పట్ల సానుభూతి, బాధ్యతాయుతమైన వైఖరిని ప్రదర్శిస్తోంది. ఈ సంఘటన విదేశాలలో భారతీయ పౌరుల భద్రత మరియు సంక్షేమంపై భారత ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో సూచిస్తుంది.ట్రంప్ పరిపాలనలో అమెరికా కఠిన వలస విధానాలు భారతీయ పౌరులపై గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి. అక్రమ వలసల నియంత్రణ అనివార్యమైనప్పటికీ, ఈ ప్రక్రియలో మానవీయ దృక్పథం కూడా కీలకం. భారత ప్రభుత్వం ఈ సమస్యను సమతుల్యంగా నిర్వహిస్తూ, అమెరికాతో సహకారం కొనసాగిస్తూ, తిరిగి వచ్చిన పౌరుల పునరావాసం కోసం కూడా చర్యలు తీసుకోవాలి. అలాగే, విదేశాలలో ఉన్న భారతీయ విద్యార్థులు, ఉద్యోగుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతమైన వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా వారి భద్రతను మెరుగుపరచవచ్చు.అమెరికా నుంచి భారతీయుల బహిష్కరణ, ఇరాన్‌లో తప్పిపోయిన పౌరుల గురించి భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చేపడుతున్న చర్యలు దేశం యొక్క బాధ్యతాయుతమైన విధానాన్ని ప్రతిబింబిస్తాయి. అక్రమ వలసల నియంత్రణ, విద్యార్థుల సంక్షేమం, విదేశాలలో భారతీయుల భద్రత కోసం భారత్?అమెరికా మధ్య సహకారం కొనసాగుతుండటం ఒక సానుకూల అడుగు. అయితే, ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో మరింత సమగ్రమైన విధానాలు, మానవీయ దృక్పథం అవసరం.మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నాడు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు రెట్టింపు.అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023?24లో 6.79 లక్షల ఈ?1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022?23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013?14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి.భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2024 తొలి 9 నెలల్లో ఈ?1 వీసాల జారీ 38% తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబరు వరకు కేవలం 64 వేల మందికి వీసాలు మంజూరయ్యాయి, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఇంతగా తగ్గడం ఇదే మొదటిసారి.ఇది నాన్?ఇమిగ్రెంట్ వీసా, అమెరికాలో ఫుల్?టైమ్ విద్య కోసం విదేశీ విద్యార్థులకు అనుమతినిస్తుంది. అమెరికా విద్యాసంస్థలు ఏటా రెండు సెమిస్టర్‌లలో (ఆగస్టు?డిసెంబర్, జనవరి?మే) ప్రవేశాలు కల్పిస్తాయి. భారతీయ విద్యార్థులు ఎక్కువగా ఆగస్టు సెమిస్టర్‌లో వెళ్తారు. అయితే, కఠిన వీసా విధానాలతో ఈ కలలు కల్లలవుతున్నాయి. ఈ తిరస్కరణల వెనుక అక్రమ వలసలను అరికట్టడం, వీసా నిబంధనలను కఠినతరం చేయడం వంటి కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో, విద్యార్థులు ఆర్థిక స్థిరత్వం, సరైన డాక్యుమెంటేషన్, చదువు తర్వాత స్వదేశం తిరిగి వెళ్లే హామీని స్పష్టంగా చూపించాల్సి వస్తోంది.



## జాతీయజెండాను ఎగురవేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు



కరీంనగర్ జూన్ 02 ,తెలంగాణ అవతరణ దినోత్సవ పురస్కరించుకొని చింతకుంటలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయజెండాతో పాటు పార్టీ పతకాన్ని జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు ఎగురవేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షల మేరకు 14 ఏళ్ళు సుదీర్ఘ పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ సాధించారని పేర్కొన్నారు. సాధించిన తెలంగాణను 10 ఏళ్ల కాలంలో ఆయన ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, కొత్తపల్లి మండల అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ జూన్ 02 కరీంనగర్ పట్టణం తొమ్మిదవ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్, ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ మాతృమూర్తి మాసం కమల రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. మరణ వార్త తెలుసుకొని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , రాపర్తి ప్రసాద్ , కొట్టే మురళీకృష్ణ , కోదూరి మహేందర్ గౌడ్ తదితర బిజెపి నాయకులు మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కీ. శే. మాసం కమల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులందరూ మనోధైర్యంతో ఉండాలని , వారందరినీ ఓదార్చారు.

# అమరవీరులకు ఘనంగా నివాళి

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధిజూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పొందెం వీరయ్య, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పికిరణ్ ఖరే ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ...శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని... తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవం అని అన్నారు.జై తెలంగాణ.. ఇది నినాదం కాదు. యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస. అంతేకాదు.. అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం.., అజరామరం.. వారి త్యాగం.., వారి త్యాగ స్ఫూర్తి నిరుపమానం. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా... ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ తృణప్రాయంగా త్యజించారు. నావల్లనైనా తెలంగాణ రాష్ట్రం రావాలి” విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డి లాంటి వందలమంది ప్రాణాలర్పించారు.తెలంగాణ ఉద్యమంలో



బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని గత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ.. ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మందికి పైగా ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారని ఉద్యమకారులు చెబుతున్నారు.
అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం.. విలువైన ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను ఉజ్వలంగా స్మరించుకోవాలి... బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో... వారి ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. వారు కలలు కన్న తెలంగాణ పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం. వందలాది అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదిలేలా... వీరుల త్యాగం భవిష్యత్ తరాలకు తెలిపేలా మనందరం సమిష్టి గా కృషి చేయాలి.

## శాతవాహనలో జాతీయ పతాకం ఎగరవేసిన ఉపకులపతి ఆచార్యయు ఉమేష్‌కుమార్



**శాతవాహన విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలో ముందు వరుసలో నిలపాలి**

కరీంనగర్: కరీంనగర్ జూన్ 02శాతవాహన విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ జాతీయ పతాకం ఎగరవేసారు. తెలంగాణ రాష్ట్ర గీతం, జాతీయ గీత ఆలాపన అనంతరం ఉపకులపతి విశ్వవిద్యాలయ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలవాలంటే మనమంతా శాయశక్తుల కృషి చేయాలని మనకున్న వనరులను వినియోగించుకొని కష్టపడి పనిచేయాలని ముఖ్యంగా విశ్వవిద్యాలయాలలో చదువు యొక్క ప్రాముఖ్యతను పెంచాలని, సిబ్బంది శ్రద్ధతో, ఆసక్తితో పనిచేసి శాతవాహన విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలోనే అన్ని విశ్వవిద్యాలయాల కన్నా ముందు వరుసలో నిలపాలని కోరుతూ విశ్వవిద్యాలయంలో కొత్త కోర్సులు ఈ అకాడమిక్ ఇయర్లో ప్రారంభిస్తున్నామని, న్యాయ కళాశాలకు విశ్వవిద్యాలయంలో భవన నిర్మాణం చేస్తామని, అన్ని కళాశాలలలో సెమినార్ హాల్లను పునర్ నిర్మిస్తున్నామని, రాష్ట్రంలో ఏ ఇతర విశ్వవిద్యాలయానికి కూడా మంజూరు కానీ పార్ట్ టైం అధ్యాపక పోస్టులను మన యూనివర్సిటీకి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ దేశం ముందుకు సాగాలంటే రాష్ట్రాలు ముందంజలో ఉండాలని, రాష్ట్రాలు ముందంజలో ఉండాలంటే రాష్ట్ర ప్రజలు కలిసికట్టుగా ముందుకు సాగాలని అలాగే విశ్వవిద్యాలయంలోని సిబ్బంది క్రమశిక్షణతో నడుచుకోవాలని ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే మన ఈ తెలంగాణ అని దానిని మనము అభివృద్ధి చేసుకోవడమే వారి త్యాగాలకు మనం ఇచ్చే గౌరవమని అన్నారు. ఈ రాష్ట్ర అవతరణ వేడుకలలో ఉపకులపతితో పాటు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, ఓ ఎస్ డి టు విసి డా. హరికాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జయంతి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా. శ్రీశైలం, గోదావరిఖని పీజీ కళాశాల ప్రిన్సిపల్ రమాకాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డా.సురేష్ కుమార్ వివిధ విభాగాల శాఖధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొడాలి, పిన్నెల్లి బ్రదర్స్ అరెస్టేనా...

గుంటూరు, : ఏపీ పాలిటిక్స్ సమ్‌థింగ్ డిఫరెంట్. ఎప్పుడు ఎవరిపై కేసులు నమోదవుతాయో..ఎప్పుడు ఎవరిని అరెస్ట్ చేస్తారో కూడా ఊహకందని పరిస్థితి. అందుకు తగ్గట్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫ్యాన్ పార్టీ లీడర్లను ఒకదాని తర్వాత మరో కేసు వెంటాడుతోంది. కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్‌తో మరోసారి వైసీపీ నేతల్లో టెన్షన్ మొదలైందట. ఇదే సమయంలో పిన్నెల్లి సోదరులపై మరో హత్యాయత్నం కేసు నమోదైంది.ఇప్పటికే చాలామంది వైసీపీ నేతలపై కేసులు ఫైల్ అయ్యాయి. వల్లభనేని వంశీ పలు కేసుల్లో జైలులోనే ఉంటూ..బెయిల్ కోసం లీగల్ ఫైట్ చేస్తున్నారు. మరోవైపు అనేక మంది వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించారు. బెయిల్ దొరకని వారు పరారీలో ఉన్నారు. ఇలా పరారీలో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని లేటెస్ట్‌గా పోలీసులు అరెస్ట్ చేశారు.ఇక పిన్నెల్లి సోదరులది మరో కథ. ఓ డబుల్ మర్డర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి. పల్నాడు జిల్లా బొదిలవీడులో ఇద్దరిని కారుతో ఢీకొట్టి హత్య చేసిన కేసులో సోదురులపై కేసులు నమోదయ్యా యి. ప్రస్తుతం ఇద్దరూ పరారీలో ఉన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నా యి. ఇక వీరు మాత్రమే కాదు..ఇప్పటికే పేర్నినాని, సజ్జల భార్గవ్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొడాలినాని..ఇలా ఎంతో మంది వైసీపీ నేతలపై కేసులు నమోదయ్యాయి. ఇప్పుడీ నేతలంతా లీగల్ టీమ్‌ను పెట్టుకుని కోర్టులకు తిరుగుతున్నారు.అయితే ఇక్కడ అధికార పార్టీ ఆవేశంగా కాకుండా ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్టు కనిపిస్తోంది. రాత్రికి రాత్రి అరెస్టులు చేయడం కాకుండా.. న్యాయపరంగా అన్ని అవకాశాలు ఇస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు వెళ్లే అవకాశాలు ఇస్తున్నారు. అంతే కాదు గతంలో వారు చేసిన అక్రమాలు, దాడులు ఏవైనా ఉంటే అందుకు సంబంధించిన వీడియోలు, ఆధారాలతో ప్రూఫ్స్ బయటికి తీస్తున్నారు. ఇలా పక్కగా నేతలను లాక్ చేస్తున్నారు. ఇప్పటికే కాకాణి, పిన్నెల్లి సోదరులకు ఉచ్చు బిగిసినట్లే అంటున్నారు. రెడ్‌బుక్ మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని జగన్ అంటుంటే..ఎర్ర రంగును చూస్తే భయపడిపోతున్నారని లోకేశ్ రివర్స్ అటాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీకి జూన్ నెల టెన్షన్ పట్టుకుందట. అసలే ఇప్పుడు లిక్కర్ స్కామ్ కేసు ఇన్వెస్టిగేషన్ నడుస్తోంది. ఓవైపు సిట్..ఇంకోవైపు ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి. కీలక నిందితులను విచారించి..అసలు సూత్రధారి ఎవరో తేల్చే పనిలో పడ్డాయి దర్యాప్తు సంస్థలు. ఇలాంటి సిచ్యువేషన్‌లో మరో నాలుగైదు రోజుల్లోనే ఇద్దరు కీలక నేతల అరెస్టులు ఉంటాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అది కూడా లిక్కర్ స్కామ్‌లోనని అంటున్నారు.అయితే ఇప్పటివరకు ఏపీలో అందరూ అనుకున్నట్లు, ఊహించినట్లు అరెస్టులు జరగడం లేదు. కొడాలి నాని అరెస్టుపై చాలా రోజులుగా లీక్స్ వస్తున్నాయ్. కానీ ఆయన అరెస్ట్ ఆలస్యం అవుతూ వస్తోంది. దాంతో ఇప్పటికే ప్రచారంలో ఉన్న నేతలను అరెస్ట్ చేస్తారా లేక ఏదైనా కొత్త కేసు తెరమీదకు వచ్చే అవకాశం ఉందా అన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి.నెక్స్ట్ అరెస్టులు లిక్కర్ స్కామ్ కేసులోనే ఉంటే అది ఏపీ పాలిటిక్స్‌లో మరో సెన్సేషనల్ కేసు కానుంది. ఎందుకంటే వైసీపీ అధినేత టార్గెట్‌గానే లిక్కర్ ఫైల్స్ కథేంటో తేల్చే పనిలో ఉన్నాయట దర్యాప్తు సంస్థలు. అదే జరిగితే వైసీపీ అధినేతకు సన్నిహితంగా ఉన్న ఓ మాజీ మంత్రితో పాటు, ప్రస్తుత వైసీపీ సిట్టింగ్ ఎంపీ అరెస్ట్ కావొచ్చన్న టాక్ వినిపిస్తోంది. అదీ కాకపోతే కొడాలినాని, పిన్నెల్లి బ్రదర్స్‌ను అదుపులోకి తీసుకునే అవకాశం లేకపోలేదంటున్నారు. ఇకపై కేసుల ఉచ్చులో చిక్కుకోబోయేది ఎవరన్నది చూడాలి మరి.

## జిల్లా కోర్టులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణములో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితవాని, పోక్సో కోర్టు స్పెషల్ పి.పి విష్ణువర్ధన్ రావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ, జి. ప్రియాంక, సీనియర్ న్యాయవాదులు కూనూరి సురేష్ కుమార్, భూక్యా రమేష్ నాయక్, సంగేమ్ రవీందర్, వేశాల రవీందర్, అశోక్ రెడ్డి, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

